రాగం : చక్రవాకం (16వ మేళకర్త రాగం) (క), ఆహిర్ భైరవ్ (హిం)
తాళం : రూపకం (క), దాద్రా (హిం)

రచన : మల్లవరపు విశ్వేశ్వరరావు
సంగీతం : ఎం. చిత్తరంజన్
గానం : ఎం. చిత్తరంజన్

# 19. మరపురాని కలలు కని

ప॥ మరపురాని కలలు కని - మరుదినమ్ము మేలుకొని

నిరాశలే మిగులునని తెలుసుకొంటివా

మనసా - అలసియుంటివా అలసియుంటివా ॥మరపు॥

చ॥1 ప్రేమ నిన్న రోజుదని - నేడు కరగిపోయెనని

వేదనయే రేపటని - తెల్లమాయెనా

గుండెలు తల్లడిల్లెనా - తల్లడిల్లెనా ॥మరపు॥

చ॥2 చిగురు ఎండి రాలునని - ఎగిరిపోవు కోయిలని

క్షణికమే వసంతమని - కనులగట్టెనా

అశ్రులు కరిగిరాలెనా - మనసా

అలసటాయెనా - అలసటాయెనా ॥మరపు॥